This Question Paper contains 2 Printed Pages.

**01T(A)**

# TELUGU, Paper - I

*(First Language)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

***Instructions :***

1. *Answer the questions under **Part-A** on a separate answer book.*
2. *Write the answers to the questions under **Part-B** on the question paper itself in the space provided and attach it to the answer book of **Part-A**.*

---

## Part - A

***Time : 2 Hours*** ***Marks : 35***

**I. అవగాహన – ప్రతిస్పందన** **(15 మార్కులు)**

1. క్రింది పద్యాలలో **ఒకదానికి** ప్రతిపదార్థం వ్రాయండి. **5**

అ) సిరిలేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండొదలన్
గురుపాదానతి కేలనీగి చెవులందున్ విని వక్త్రంబునన్
స్థిరసత్యోక్తి భుజంబులన్విజయముల్చిత్తం బునన్సన్మనో
హర సౌజన్యము గల్గిన స్సురభిమల్లా! నీతివాచస్పతీ!

ఆ) బీదలకన్న వస్త్రములు పేర్మినొసంగుము తుచ్ఛసౌఖ్యసం
పాదనకై యబద్ధముల బల్కకు, వాదములాడబోకు, మ
ర్యాదనతిక్రమింపకు, పరస్పరమైత్రి మెలంగు, మిట్టివా
వేదములంచెరుంగుము, వివేకధనంబిదినమ్ముచిత్తమా!

2. క్రింది పద్యాలలో **ఒకదానిని** పాదభంగం కాకుండా పూరించి, భావం వ్రాయండి. **5**

అ) దెసలను కొమ్ము లొయ్య ..............................
..............................................................
..............................................................
.............................. బ్రాకె సముత్సుకాకృతిన్.

ఆ) మా సర్దారుడు తొందరన్ బడి ..............................
..............................................................
..............................................................
........................ కనులయందున్ దాల్మి సారింపుమీ!

3. క్రింది గద్యాంశాన్ని చదవండి. **ఐదు** ప్రశ్నలు తయారు చేయండి. 5

ఈ పుస్తకంలో నూట పద్దెనిమిది మందిని మాత్రమే ఎంచుకున్నది మా పరిమితులరీత్యానే. మరింత ఆర్థిక వెసులుబాటు ఉంటే ఇంతే ప్రాముఖ్యతగల మరో రెండువందల మంది ఈ పుస్తకంలో ఉండేవారు. ఇది మొదటి పుస్తకమే. తరువాత పుస్తకాలలో వాళ్ళు ఒక క్రమంలో పరిచయమవుతారు. వీరినే ఎందుకు ఎంచుకున్నారనే దానికి అది మా ఎంపిక అనటం కంటే సమాధానం ఏముంటుంది? ఆయా రంగాలలో వాళ్ళు చేసిన కృషి, వాళ్ళు వేసిన ముద్ర మొట్టమొదటగా ఒక ప్రత్యేక రంగంలో అడుగు పెట్టినపుడు వాళ్ళెదుర్కొన్న సంక్లిష్ట సందర్భాలు, ప్రజలలో వారికున్న స్థానం, వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకున్నాం.

## II. స్వీయరచన (20 మార్కులు)

అ) క్రింది ప్రశ్నలకు **నాలుగైదు** వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి. 4×2=8

4. వెన్నెల పాఠ నేపథ్యాన్ని వ్రాయండి.
5. యక్షుడి అప్పు పాఠ రచయితను గురించి తెలపండి.
6. చిత్రగ్రీవుని గురించి మీకు ఆశ్చర్యం కలిగించిన విషయాలు ఏవి?
7. సోన్‌దేవుని మనస్తత్వాన్ని సొంతమాటలలో వ్రాయండి.

ఆ) క్రింది వానిలో ప్రతి భాగం నుండి కనీసం **ఒక ప్రశ్నకు** పది లేక పన్నెండు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి. 2×6=12

8. నగరగీతం పాఠ సారాంశాన్ని మీ సొంతమాటలలో వ్రాయండి.

**లేదా**

మాణిక్యవీణ కవితలో కవి ఏయే విషయాలను ప్రస్తావించాడు?

9. హిరణ్యకుని వృత్తాంతాన్ని మీ సొంతమాటలలో వ్రాయండి.

**లేదా**

బూర్గుల వ్యక్తిత్వంలోని మహోన్నత లక్షణాలను వ్రాయండి.